సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,6 ఆగస్టు 2024

అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు

– ఐదో సర్కిల్ పరిధిలో మస్తర్ పరిశీలించిన కమిషనర్ భావన

కాకినాడ,మేజర్న్యూస్ : అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ భావన అన్నారు. పారిశుధ్య పనుల తనిఖీల్లో భాగంగా సోమవారం ఉదయం ఐదున్నర గంటలకు ఆమె నగరంలోని ఐదో సర్కిల్ పరిధిలోని మస్తర్‌ను పరిశీలించారు. అనంతరం ఏటిమొగ వెహికల్ యార్డ్, గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఐదో సర్కిల్ పరిధిలో సిబ్బంది సమయానికి విధులకు హాజరవుతున్నదీ లేనిదీ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఎంత మంది వస్తున్నారు. ఎంతమంది రావాలి? విధులకు ఎంత మంది గైర్హాజరవుతున్నదీ వంటి వివరాలను తనిఖీ చేశారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఏటిమొగ వెహికల్‌యార్డుల్లో మొత్తం ఎన్ని వాహనాలు ఉన్నాయి. అవి ఎప్పుడెప్పుడు వెళుతున్నాయి? వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఎస్కలేటర్ ఎక్కడ..?

– ఆడిటర్లు ఆడింది ఆట..పాడింది పాట
– నెలరోజులుగా బిల్లులు పెండింగ్
– ఇయర్లీ ఆడిట్‌కు ఓ రేటు.. ప్రీ ఆడిట్‌కు మరో రేటు
– అప్పుల అప్పారావులుగా ఈఓలు
– దేవుడి పరువు ఆడిటర్ల పాలు

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చింది అన్నది సామెత. దేవదాయ శాఖలో పనిచేస్తున్న పెద్ద ఆలయాల ఈవోల పరిస్థితి అదే విధంగా తయారయింది. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా కేవలం దేవాదాయ శాఖలో మాత్రమే ప్రీ ఆడిట్ ప్రవేశపెట్టారు. ఇది కూడా గత ప్రభుత్వం తామడిగిన డబ్బులు ఆ శాఖ నుంచి ఇవ్వడం లేదన్న నెపంతో ప్రీ ఆడిట్ విధానాన్ని వేధింపులు కోసం పెట్టిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈ ప్రీఆడిట్ పెద్ద తలనొప్పిగా తయారైంది. ఆడిటర్లు తమ వద్ద బిల్లులు పెండింగ్ పెట్టుకుంటున్నారు. దీంతో ఈవోలు అప్పుల పాలవుతున్నారు.

ఆటోఎస్కలేటర్ విధానానికి స్వస్తి : ప్రీఆడిట్ విధానం ప్రవేశపెట్టినపుడు ఈ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చిన దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ ప్రీ ఆడిట్ కి సంబంధించి సంబంధిత ఆడిట్ చేసే ఆడిటర్‌కు బాధ్యత మూడు రోజులు మాత్రమే ఉంటుంది. నాలుగో రోజు అది జిల్లా ఆడిటర్ వద్దకు వెళ్తుంది. ఆయన వద్ద అది మూడు రోజుల్లో పరిష్కారం కావాలి. ఏడో రోజు ఇది స్టేట్ ఆడిట్ ఆఫీస్ కి వెళ్తుంది. ఏడవ రోజుకు కూడా పరిష్కారం కాకపోతే ఆటోమేటిక్‌గా అది అనుమతి పొందినట్టే. ఆ బిల్లు జారీ చేయవచ్చు అని చెప్పారు. కేవలం కొద్ది రోజులు మాత్రమే ఇది అమల్లోకి వచ్చింది.

బిల్లులు పెండింగ్ : ఆడిట్ బిల్లులు ప్రీ ఆడిట్‌కి వెళ్ళినప్పుడు ఎందుకు పెండింగ్‌లో పెడుతున్నారంటే ఎలాంటికారణాలు చూపడంలేదు. వాస్తవానికి వాటిపై అనుమానాలు ఉంటే ఆన్‌లైన్‌లో జరుగుతుంది కాబట్టి వెంటనే బిల్లుకు వెనక్కి పంపాలి.కానీ ఆడిటర్లు తమ వద్ద పెట్టుకుంటున్నారు. వారు అడిగిన డబ్బులు ఇచ్చిన తర్వాత మాత్రమే వాటిని పరిష్కరిస్తున్నారు.దీనివల్ల ప్రతిసారి బిల్లు పెట్టినప్పుడు తాము డబ్బులు చెల్లించాల్సివస్తుందనిఈవోలు వాపోతున్నారు. ఆటో ఇస్కిలేటర్ విధానం అమలుకాకపోవడం వల్ల తాము అప్పుల పాలైపోతున్నాము, వడ్డీలు ఎవరు కడతారని ఈఓలు ప్రశ్నిస్తున్నారు. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఓ ఆలయానికి సంబంధించి పెద్ద వార్షిక కార్యక్రమం జరిగింది. ప్రీ ఆడిట్ ఇవ్వనిదే డబ్బులు ఖర్చుచేయడానికి లేదు. చాలా మందికి అడ్వాన్సులు ఇవ్వాలి. దీంతో ఆఈవో5లక్షల రూపాయలు అప్పు చేశారు. ఖర్చులు పెట్టారు. నెలలు గడిచిపోయాయి. ప్రీ ఆడిట్ అతీగతీ లేదు. ఇప్పటికీ మూడు లక్షల అప్పు తీరలేదు. ఇంకా ఆ జాతర బిల్లులు ప్రీ ఆడిట్‌కి పెండింగ్‌లో ఉన్నాయి. అదే విధంగా కాకినాడ జిల్లాలో ఓఆడిటర్ బిల్లుల పెండింగ్‌లో పెట్టడంతో జాతర నిర్వహించిన ఈవో అప్పుల పాలయ్యారు. మరో ఈవోకు సంబంధించి 45 బిల్లులు ఒక ఆడిటర్ పెండింగ్‌లో పెట్టారు. దీనిని బట్టి ఎన్ని ఇబ్బందులు పడుతున్నామో చూడాలని ఈవోలు మొత్తం కోరుతున్నారు.

ఆడిటర్ల అంతర్గత బదిలీలు : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆడిటర్ల అంతర్గతబదిలీలుజరిగాయి.గతంలోప్రీ ఆడిట్ చేసినఆడిటర్లు మారారు. కొత్త ఆడిటర్లు వచ్చారు.దీంతోమామూళ్లుపెంచాల్సివస్తోంది. కొంత మంది ఎలాంటి సాకులు చూపించడం లేదు. బిల్లులు పెండింగ్‌లో పెట్టిస్తున్నారని ఈవోలుఆరోపిస్తున్నారు.20నుంచి30బిల్లులు పెండింగ్ లో పెడితే వాటి అన్నిటికి డబ్బులు ఎపుడు చెల్లించాలి. చీపుర్లు, ఫినాయిలు, యాసిడ్ వంటి పరిశుభ్రత కోసం కొనుగోలు చేసినందుకు కూడా బిల్లులు పాస్ చేయకపోతే తాము తమ జీతం నుంచి ఖర్చు పెట్టాలని వాపోతున్నారు.

ఆడిటర్లకు ఎలాంటి అధికారాలు లేవు : ఈ సొమ్ము ప్రభుత్వానిది కాదు. దేవాదాయ శాఖది. పారదర్శకంగా ఉండేందుకు ఆడిట్ విధానాన్ని తీసుకొచ్చారు. దీనిని ఆడిటర్లు కనక వర్షం కురిపించే అస్త్రంగా మార్చుకున్నారని పలువురు దేవాదాయ అధికారులు ఆరోపిస్తున్నారు.

వార్షికఆడిటింగ్ : ప్రస్తుతంఅన్నిఆలయాల్లోవార్షిక ఆడిట్ జరుగుతోంది. ఈ ఆడిట్ నిర్వహిస్తున్నవారు పలుఅభ్యంతరాలు పెడుతున్నారు. అయితే తాము ప్రీ ఆడిట్‌లో వీటికి అనుమతి పొందామని ఈవోలు చెబుతున్నా వారు వినడం లేదు. ప్రీ ఆడిట్‌కు తమకు సంబంధం లేదంటున్నారు. కానీ ప్రీ ఆడిట్ చేసేవారు, వార్షిక ఆడిట్ చేసేవారు ఒకే విభాగానికి చెందిన స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ అధికారులే. ప్రీ ఆడిట్‌లో అనుమతి పొంది బిల్లులు ఖర్చు చేసినప్పుడు వార్షిక ఆడిట్‌లో మళ్లీ ఎలా అభ్యంతరాలు పెడతారని దేవాదాయశాఖ ఈవోల సంఘం ప్రశ్నిస్తోంది. కానీ సమాధానం చెప్పడం లేదు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న వార్షిక ఆడిట్లో క్లియర్ చేసుకునేందుకు మళ్లీ మామూళ్లు ఇస్తున్నామని ఈవోలు బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు.

మంత్రి దృష్టి సారించాలి : దేవాదాయ శాఖలో మాత్రమే కొనసాగిస్తున్న ఈ ప్రీ ఆడిట్ విధానాన్ని తొలగించే విధంగా దేవాదాయ శాఖ నూతన మంత్రి, రాష్ట్రంలోనే సీనియర్ ఎమ్మెల్యే, నీతి నిజాయితీకి మారుపేరుగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి దృష్టి సారించాలని దేవాదాయశాఖ అధికారులు కోరుతున్నారు. ప్రీ ఆడిట్ చేసినప్పుడు వార్షిక ఆడిట్‌లో అభ్యంతరాలు వస్తే వాటిపై తమను కాకుండా ప్రీ ఆడిట్ చేసినవారిని బాధ్యులుచేసి చర్యలుతీసుకోవాలనిఈఓల సంఘంమంత్రిని కోరుతోంది. అది చేసేది, ఇది చేసేది ఒకరే. రెండుసార్లు మామూళ్లు ఎలా ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. వార్షిక ఆడిట్ కోసం ఒక్కో ఆలయం లేదా సంస్థ నుంచి ప్రతి ఏటా 1.5 శాతం అధికారకంగా చెల్లిస్తున్నాం. ఇది కాక ప్రతి బిల్లు క్లియర్ చేసేందుకు నాలుగు నుంచి ఐదు బిల్లులకు కలిపి ప్రీ ఆడిట్‌లో లంచాలు ఇస్తున్నాం. వీరికి నెలనెలా ఇస్తున్న మామూళ్లు ఎలా ఖర్చు రాయాలి. దీనిపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తామని పలువురు ఈవోలు హెచ్చరిస్తున్నారు.

ఆటో ఎస్కాలేటర్ అమలు చేయాలి : ఏదైతే ప్రీ ఆడిట్‌కు సంబంధించి వారంరోజులు దాటిన తర్వాత ఆడిటర్లు బిల్లు క్లియర్ చేయకపోతే ఆటో ఎస్కిలెటర్ విధానం ద్వారా ఆటోమేటిక్‌గా బిల్లు జారీ అయినట్టుగా గుర్తించాలనినిబంధననుయధావిధిగా అమలుచేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం ప్రీ ఆడిట్‌పై రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఆందోళన జరుగుతోంది.

సమస్యలను సత్వరం పరిష్కరించాలి

– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహించిన కమిషనర్ భావన
– 'డయల్ యువర్ కమిషనర్'కు 15 మంది ఫోన్

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వచ్చిన ప్రతి ఒక్క సమస్యనూ సత్వరమే పరిష్కరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని, అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను కమిషనర్ నిర్వహించారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, యూపీఏ విభాగాలకు సంబంధించి 15 మంది ఫోన్ ద్వారా సమస్యలు విన్నవించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ భావన అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా నరపాలక సంస్థ కార్యాలయంలో నేరుగా ప్రజల నుంచి కమిషనర్ వినతులు స్వీకరించారు. పింఛన్లు మంజూరు, శానిటేషన్, ఇంజినీరింగ్ విభాగములకు సంబంధించి వివిధ అంశాలపై ఫిర్యాదులు అందాయి. ప్రజలు ఇచ్చిన వినతులను స్వయంగా తీసుకొని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దరఖాస్తుకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని స్పష్టం చేశారు. పరిష్కారమైన సమస్యలకు సంబం ధించి సంబంధిత దరఖాస్తుదారునికి సమాచారం కూడా ఇవ్వాల న్నారు. ఆయా దరఖాస్తుల ప్రగతిపై ప్రతివారం సమీక్షిస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్ పి.సత్యకుమారి, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, డీసీపీ హరిదాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, పలువురు డీఈ లు,ఏఈలు, సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

ఆగష్టు 1వ తేదీ 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు

కాకినాడ, మేజర్న్యూస్ : ఆగష్టు 1వ తేదీ 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ ప్రభావతి తెలిపారు. కాకినాడ ఏటిమోగ దుర్గాదేవి ఆలయంలో ఐ.సి.డి.ఎస్. ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలను పురస్కరించుకుని గర్భిణీ స్త్రీలకు తల్లిపాలుపై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి అంగన్వాడి టీచర్ నూకరత్నం అధ్యక్షత వహించగా సూపర్ వైజర్ ప్రభావతి ముఖ్య అతిథిగా పాల్గొని గర్భిణీ స్త్రీలకు తల్లి పాలు విశిష్టతను తెలియజేసి, శీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ శిశువు జన్మించిన వెంటనే తల్లిపాలును త్రాగించడం ద్వారా ఎన్నోరకాల వ్యాధులను నియంత్రిం చవచ్చని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం ఇతరపౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు సుజాత, సత్యకుమారి, కృష్ణకుమారి, దీవెన, కుమారి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి 461 అర్జీలు

కాకినాడ,మేజర్న్యూస్: సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కెఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, డీఎల్డీవోలు పి.నారాయణ మూర్తిలతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ పరిష్కారించ వలసిందిగాఅధికారులకు ఆదేశించారు .రెవిన్యూ, పింఛన్ల మంజూరు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు,భూరికార్డుల ఆన్‌లైన్, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు,పారిశుద్ధ్యం, సధరం సర్టిఫికేట్, దివ్యాంగులకు పరికరాలు మంజూరు వంటి అంశాలకు చెందిన 461 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అర్జీల పరిష్కారాల ప్రగతిని ప్రతి శనివారం సమీక్షించడం జరుగుతుందని డీఆర్వో తెలిపారు.కార్యక్రమంలో వివిధశాఖలజిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లుగా బోట్ క్లబ్‌ను ఎంతమంది కమీషనర్లు పర్యటించినా... ఉద్యానవనం అభివృద్ధి నిల్

– ఆస్తిపన్నుల ఆదాయాన్ని పార్కుల ప్రగతికి వినియోగించాలి
– పౌరసంక్షేమ సంఘం

కాకినాడ, మేజర్ న్యూస్ : గత నెలలో మున్సిపల్ కమీషనర్ పర్యటించిన బోట్ క్లబ్ పార్కులో ఎటువంటి పరిష్కారాలు లేకుండా సమస్యల ను గాలికి వదిలివేయడం అత్యంత దురదృష్టకరమని, గత రెండేళ్లుగా ప్రతి కమీషనర్ బోట్ క్లబ్‌ను పర్యటించడం మినహా శాశ్వత ప్రాతిపదికన సౌకర్యాలు సమకూర్చే విధులు సమస్యల పరిష్కారాలు జరగడం లేదని, స్థానిక ఒకటవ డివిజన్ లోని బోట్ క్లబ్ ఉద్యానవనాన్ని రోజువారీ పర్యవేక్షణ లేకుండా నగర పాలక సంస్థ అధ్వానంగా వదిలివేయడం వలన సమస్యలు తీవ్రతరం అయ్యాయని పౌర సంక్షేమ సంఘం ఒక ప్రకటనలో నిరసన వ్యక్తం చేసింది. వాకింగ్ ట్రాక్ నడకకు పనికి రాకుండా 70 శాతం అత్యంత దురదృష్టకరంగా మారిపోవడం పలుచోట్ల వర్షం నీరు నిలిచి బురదమయం కావడం శోచనీయంగా వుందన్నారు. అధికారులు వచ్చినప్పుడు వంది మాగధులతో ఫోటోలు తీయించి మీడియాకి పంపడంలో చేస్తున్న ఆర్భాటం నిర్వహణ చేయించడంలో తగిన శ్రద్ధ చేయడం లేదన్నారు.

డయేరియా ప్రభలుతున్నవేళ పార్కుల్లో చెత్తలను రోజుల తరబడి తరలించకపోవడం, బురదమయంగా మారిన బాటలు, విరిగిన విద్యుత్ స్తంభాల మార్చకుండా వదిలివేయడం నిర్లక్ష్యానికి పరాకాష్టగా వుందన్నా రు. పార్కుల్లో ఏర్పడుతున్న అంధకారం వలన మద్యం గంజాయి సేవించేవారు వినియోగించుకుంటున్న దుస్థితి దురదృష్టకరమన్నారు. పార్కుల్లో నిరుపయోగంగా మారిన జిమ్ పరిక రాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. పార్కులోని విద్యుత్ స్థంభాల ఫీజు బాక్సులు చేతికందే ఎత్తులో వుండడం పాడైన డోర్లు కారణంగా ప్రమాదాలు జరిగే దుస్థితి వున్నా పట్టించుకోకపోవడం తగదన్నారు. పార్కుల అభివృద్ధిపై స్పెషల్ ఆఫీసర్ మున్సిపల్ కమీషనర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు గ్రీవెన్స్‌లో కోరారు.

హెూదానిచ్చి పార్టీకి సేవ చేసుకునే అవకాశం కల్పించండి

– సీఎం చంద్రబాబును కోరిన ఏసుదాసు

కాకినాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీకి క్రమశిక్షణ గల నాయకుడిగా పనిచేస్తున్న తనకు రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పదవిని ఇచ్చి పార్టీకి పనిచేసి సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని సీఎం చంద్రబాబును టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు కోరారు. ఇంతకాలం పార్టీకి పని చేసిన తాను ఈ హెూదా గనుక కల్పిస్తే రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలు తిరిగి మెరుగైన సేవలు చేసుకునే అవకాశం కలుగుతుందని చంద్రబాబుతో దాసు చెప్పారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీరాష్ట్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబును దాసు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా దాసు చంద్రబాబుతో మాట్లాడుతూ రాష్ట్రంలో బలమైన కాపు సామాజిక వర్గానికి తాను ఒక బలమైన నాయకుడిగా ఉండి టీడీపీ గెలుపు కోసం సుమారు 47 అసెంబ్లీ, 10 పార్లమెంట్ నియోజకవర్గంలలో సభలు, సమావేశాలు నిర్వహించి కాపు ఐదు ఉపకులాల్లో ఐక్యతను పెంచి సమన్వయంతో అందరిని తెలుగుదేశం పార్టీకి పనిచేసేలా చేయడంలో సఫలీకృతులైనట్లు చెప్పారు. తనకు కాపు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని లేని పక్షంలో అదే స్థాయిలో రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రకటించాలని సూచించారు. తాను ఇప్పటివరకు ఆంధ్ర కాపు సద్భావన సంఘం అధ్యక్షుడిగాను, రాష్ట్ర కాపు జేఏసీ కన్వీనర్ గాను వ్యవహరిస్తున్నట్లు చంద్రబాబుకు దాసు చెప్పారు. కాకినాడ జిల్లాలో సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ వంటి వారు తనకు అండగా ఉన్నారని వారు తనకు మద్దతిస్తారని కూడా చెప్పారు. జనసేన, బీజేపీలలోని నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా తనకు కాపు కార్పొరేషన్ చైర్మన్ లేదా రాష్ట్ర స్థాయిలో చైర్మన్ పదవి ఇస్తే సంతోషపడేవాళ్ళు చాలామంది ఉన్నారని చెప్పారు. ఈ విధంగా తనకు రాష్ట్రస్థాయిలో పదవి కల్పించి పార్టీకి ఉపయోగించుకొని ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించాలని దాసు చంద్రబాబును కోరారు.

వివేకానంద పార్కు తూర్పు, దక్షిణం గేట్లు తెరవాలి

– డయల్ యువర్ కమీషనర్‌లో భావనను కోరిన పౌరసంక్షేమ సంఘం

కాకినాడ, మేజర్ న్యూస్ : వివేకానంద పార్కుకు తూర్పు (జవహర్ వీధి) దక్షిణం (బాదం వారి వీధి కరెంటు ఆఫీస్ కార్నర్) వైపున వున్న పార్కు ప్రధాన గేట్లు తెరవాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. సోమవారం ఉదయం డయల్ యువర్ కమీషనర్ 0884- 2357800కు ఫోన్ చేసి సమస్యను వివరించారు. కరోనా లాక్‌డౌన్‌లో మూసివేసిన ప్రధాన గేట్లను రెండేళ్ల నుండి తెరవకపోవడం వలన స్థానిక వృద్ధులు పార్కు ప్రయోజనాలు పొందలేకపోతున్న అవస్తలు తెలియజేసారు. పరిశీలన చేయకుండా అనుచితంగా ట్రాఫిక్ సాకుతో రెండు ప్రధాన గేట్లు మూసి ఉంచడం తగదన్నారు. బాదం వారి వీధిలో పార్కు లోపల మహిళల వ్యాయామ కేంద్రం వద్ద వున్న చిన్న గేటు వద్ద చేస్తున్న ప్రవేశ ద్వారం ఇరుకుగా వుందన్నారు. అన్నక్యాంటీన్ జంక్షన్ నుండి చిరువ్యాపారుల రద్దీలో పార్కుకు వెళ్ళడం ఇబ్బందికరంగా వుందన్నారు. వైఎస్ఆర్ స్కేటింగ్ రింక్ ద్వారం పార్కుకు వెళ్ళే సౌకర్యంగా లేదన్నారు. జవహర్ వీధి (తూర్పు) బాదం వారి వీధి (దక్షిణం) ప్రధాన గేట్లకు పార్కు గ్లోసైన్ బోర్డులు ఏర్పాటు చేసి ప్రవేశ మార్గాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. పార్కు బయట సైకిల్ ట్రాక్ వృధా కావడం వలన పార్కును ఆనుకుని వున్న ప్లాట్‌ఫారం ఉపయోగం లేకుండా ట్రాక్ మీద నడుస్తున్నారన్నారు. దీనివలన రోడ్డు వెడల్పు తగ్గిపోయి ట్రాఫిక్ ఇబ్బందులు మరింత పెరిగా యన్నారు. పిఠాపురం రోడ్డులో ఎస్.పి. ఆఫీస్ జంక్షన్ నుండి వున్న సైకిల్ ట్రాక్ గొట్టాలు తీసివేయడం వలన ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పార్కింగ్ బెడద లేకుండా వాహనదారులకు పరిస్థితులు మెరుగయ్యాయని అదే రీతిగా వివేకానంద పార్కు వద్ద నూకాలమ్మ గుడి వీధి జవహర్ వీధి ప్రాంతాల్లో సైకిల్ ట్రాక్ గొట్టాలు తొలగించి రోడ్డు మీద నిర్మించిన సిమెంట్ పలకలు తొలగిస్తే పార్కింగ్ ఏర్పాటు, ప్లాట్‌ఫారం నిర్వహణ, వృద్ధులు, మహిళలు సౌకర్యంగా పార్కుకు వెళ్ళే అవకాశం ఏర్పడుతుందన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేని అవకాశాలు ఉన్నందున ప్రత్యేక పరిశీలన చేపట్టి వివేకానంద పార్కు తూర్పు,దక్షిణం గేట్లను వేళల ప్రకారం తెరిపించాలని కమీషనర్ భావనను పౌర సంఘం కన్వీనర్,సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు కోరారు.

పర్యాటక కేంద్రంగా పిచ్చుకలంక

ఆత్రేయపురం, మేజర్న్యూస్ : మండల పరిధిలోని బొబ్బర్లంక శివారు పిచ్చుకలంకను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తుంది.ఇందులో భాగంగా సోమవారం కొత్తపేట రెవిన్యూ డివిజినల్ అధికారిజి.వి.వి.సత్యనారాయణ పరిశీలించారు 56ఎకరాల భూమిని టూరిజం అభివృద్ధి కోసం బదలాయించిన భూమిని పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఆయన వెంట అర్ఐ భవాని,మండల సర్వేయర్ ప్రభావతి, గ్రామ విఆర్వోలు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో ఘనంగా హాయ్ చిత్రం టీజర్ రిలీజ్ వేడుకలు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలులో సోమవారం హాయ్ చిత్రం టీజర్ రిలీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సత్యకృష్ణ ఫంక్షన్ హాలులో టీజర్ రిలీజ్ వేడుకలకు ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే వర్మ విచ్చేశారు. చిత్ర పరిశ్రమ యూనిట్ హీరో నార్ని నితిన్, హీరోయిన్ పుత్తడి బొమ్మ నైనో సారిక చిత్ర బృందం హీరో హీరోయిన్లు, చిత్ర పరిశ్రమ బృందం, మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే వర్మ ఫంక్షన్ హాల్‌లో వీడియో రిలీజ్ చేసి చిత్రంలో కొన్ని ఆసక్తికర సన్నివేశాలు జనసేన కార్యకర్తలకు, నాయకులకు చిత్ర బృందం చూపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పిల్లా శివకుమార్, కురుమళ్ళ రాంబాబు, చెల్లుబోయిన సతీష్, బలిరెడ్డి గంగ బాబు బస్సా చిట్టిబాబు, చలనచిత్ర బృందం ఆర్గనైజింగ్ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు డబల్ ఆర్ చిత్రం హీరో మొగలి రాజా, తలారి శ్రీనివాస్ మర్రి చిన్న, ఊటుకురి దొరబాబు, జ్యోతుల రమేష్ వీర మహిళలు, సర్కిల్ పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గున్నాబత్తుల శ్రీనివాసు, గొల్లప్రోలు సిబ్బంది ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వి.అప్పలనాయుడుకు జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు వి.అప్పలనాయుడు సిద్ధాంత వ్యాసం "సొల్యూషన్స్ టు డిఫరెన్షియల్ ఈక్వేషన్స్ యూజింగ్ బెర్న్‌స్టీన్ పాలినామియల్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మ్యాథమెటిక్స్ విభాగంలోలభించినది. వి.అప్పల నాయుడు తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మ్యాథమెటిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ డా.జి.వి.ఎస్.ఆర్. దీక్షితులు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

వరద ముంపు ప్రాంతాలలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం

అల్లవరం,మేజర్‌న్యూస్ : బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో వరద ముంపు ప్రాంతాలలో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా ప్రత్యేక శానిటేషన్ (దోమలు నివారణకు మలాథిన్ స్ప్రే చేయడం.., ఆయిల్ బాల్స్ వేయడం, బ్లీచింగ్ జల్లించడం & ఫాగింగ్ చేయించడం) పనులను ముమ్మరంగా చేయించడం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం ముంపు ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్య చర్యలు, వరద ముంపు ప్రాంతంలో ఇంకుడు గుంటలను మరియు నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగినది.ఈ ఆయిల్ బాల్స్ వలన దోమల లార్వా వృద్ధి చెందకుండాఉండుటవలన దోమలవృద్ధిని అరికట్టవచ్చును.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గా శ్రీను సదరు పనులను స్వయంగా పరిశీలించడం జరిగింది.

– విజయసింహాచార్

గురుస్మరణ ద్వారా అన్ని పొందవచ్చు

కాకినాడ,మేజర్‌న్యూస్:గురుస్మరణద్వారాఅన్ని పొందవచ్చని రాజమండ్రి ఉత్తరాదిమఠాధికారి సుధాపండితులు హిందూపూర్ విజయసింహాచార్ అన్నారు. ఉత్తరాదిమఠ యతివరేణ్యులు శ్రీసత్యాధీశ తీర్దుల ఆరాధన సందర్భంగా విశేషకార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శ్రీసత్యాధీశ మరియు శ్రీసత్యజ్ఞానతీర్దులమూలబృందావనాలకు పంచామృతాభిషేకాలు, పుష్పాలంకరణతోపాటు హారతులు చేసారు.ఈసంవత్సరం ఆరాధనలో పలువిశేషాలు చోటుచేసుకున్నాయి.

రెండు రాష్ట్రాలకు చెందిన సుధాపండితులను ఆహ్వానించడంలో విజయసింహాచార్ ఎంతో శ్రమపడ్డారు. భక్తులకు ఇంతమందిపండితులను ఒకేసారి చూసేభాగ్యం కల్పించారు. మఠజిపిఏ పం.కానుగోవివాసు దేవాచార్ (హైదరాబాద్), పం.జయతీర్దాచార్ పగడాల (హైదరాబాద్), పం.సుమంతాచార్ పాటిల్ (విజయవాడ),పం.రఘోత్తమాచార్ గౌరారం (విజయనగరం), పం.రఘుప్రేమాచార్ (గుంటూరు) మఠప్రత్యేక ఆహ్వానితులు లక్ష్మణరావు (హైదరాబాద్) సుధాధ్యయన విద్యార్ధి కాను గోవిమధ్వనాథ (హైదరాబాద్) కార్యక్రమంలో పాల్గొన్నారు.పండితులు తమ ఆధ్యాత్మిక ప్రవచనాలలో శ్రీసత్యాధీశతీర్దుల మహిమలను గురించి వివరిస్తూ గురుభక్తికి వీరి జీవితమేఅంకితంచేసిన గొప్పవ్యక్తని అన్నారు.వేదాలకు వ్యాఖ్యానంచేసిన మహానుబావులని అందుకే వీరిని వేదవ్యాఖ్యాన కర్తగా కీర్తిస్తారని అన్నారు. మూడుసార్లు సమగ్ర భూప్రదక్షణం చేసి విజయసంకేతంగా వచ్చిన ద్రవ్యాలను గురువులైన శ్రీసత్యాభినవ తీర్దులకు సంపూర్ణంగా సమర్పించిన గొప్ప యతులని అన్నారు.పరవాదులను జయిస్తూ హరిసర్వోత్తమను ప్రచారంచేయడంతో పాటు మధ్వమత ధీక్షని కూడా ప్రసాదించారు.వారి జీవితంలో అనేక అద్భుతాలు, మహిమలు మనం వీక్షించవచ్చన్నారు తప:సంపన్నులని, మూలరామ దేవుని పూజను సైతంఎంతోభక్తితోచేసిగురువుఅనుగ్రహాన్నిపొందినవారని అన్నారు. విజయదశమి నుండి రాజమండ్రి మఠ పునఃనిర్మాణ పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని పం.కానుగోవి వాసుదేవాచార్ ప్రకటించిన వెంటనే సభలో కరతళాధ్వనులతో భక్తులు తమ సమ్మతిని తెలుపడమేకాక హర్షాన్ని వ్యక్తం చేసారు.

శ్రీసత్యాధీశ తీర్దస్వామిజీ వంశీకులు మాధ్వపురోహితులు యాతగిరి మద్వేష్ మాట్లడుతూ ఉత్తరాది మఠాధీశులు శ్రీసత్యాత్మతీర్ద స్వామిజీ సందేశాన్ని వివరిస్తూ ఋగ్వేదంకు భాష్యం రాసి పరవాదుల వాదనను ఖండన చేసి గురువుల నుండి ప్రసంశలు పొందినవ్యక్తిగా కీర్తించారు. వీరు మీమాంస జ్ఞాన మరియు వ్యాకరణంజ్ఞాన, నిరుత్తజ్ఞాన కలిగిన మహానుబాలని స్వామిజీ అన్నారని చెప్పారు.గతంలో మా పితామహులు స్వర్గీయ యాతగిరి శ్రీకృష్ణమూర్తి ఆచార్ చాలా సంవత్సరాల పాటు తిరుపతి నుండి వచ్చి శ్రీసత్యాధీశస్వామిజీ ఆరాధన చేసారని ప్రస్తావించారు.

మా తరంలో కూడాస్వామిజీ బృందాన పూజ అనేకమార్లు నిర్వహించడంఅదృష్టంగాభావిస్తునామన్నారు. కార్యక్రమంలో డా.యాతగిరి పరశురామ్, న్యాపతి సుబ్బారావు,రాచూరి శేషగిరిరావు, కందాళం నరసింహారావు, ఉదయగిరి శేషగిరిరావు, పన్యాల వెంకటనరసింహారావు, జమ్మి కృష్ణారావు, కాకులవరపు భరణి కుమార్,రాచూరి కళ్యాణ్, రాచూరి రాఘవేంద్రస్వామి (వెలంపాలెం), కందాళం జయరామారావు,న్యాపతి రవీంద్ర, కృష్ణద్వైపాయనరావు, బారు రమణారావు, ద్రోణంరాజు సుబ్బారావు,అంగరలక్ష్మీనరసింహా రావు, చిల్లరిగే అన్నాజీరావు, చట్టి హనుమంతరావు, సోమరాజు, పవన్‌తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అందరికి తీర్ధప్రసాన్ని మరియు ఫలమంత్రాక్షితలను పం.విజయసింహాచార్ అందించారు.

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ మహాయజ్ఞం

రాజమహేంద్రవరంరూరల్,మేజర్‌న్యూస్:జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం మహాయజ్ఞంలో 500కు పైగా సభ్యత్వాలు జరగడానికి ముఖ్య పాత్ర పోషించి తనతో పాటు వెన్నంటే ఉండి సహకరించిన తోటి జన సైనికులకు, నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు జనసేన నాయకులు విజ్ఞన శివ తెలిపారు. నాలుగో విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో 500 పైగా సభ్యత్వాలు నమోదు చేయించిన రాజమండ్రి రూరల్ నియోజకవర్గం జనసేన నాయకులు విజ్ఞన శివకి జనసేన పార్టీ అభినందనలు తెలిపింది.

డాక్వా మహిళలు ఆందోళన

అంబాజీపేట,మేజర్‌న్యూస్ : డ్వాక్రా సంఘ సభ్యుల తీర్మాణాలు, అనుమతులు లేకుండా కొత్త యానిమేటర్ను ఎలా నియమిస్తారని ఏపీఎం గంగాధారరావును నిలదీశారు. కే.పెదపూడికి చెందిన ఉదయ, అశ్విని, సౌభాగ్యలక్ష్మి, దుర్గా, రాజరాజేశ్వరి, శ్రీరామ్, సాయిలీల డ్వాక్రా గ్రూపులతో పాటు మరో 23 డ్వాక్రా సంఘాల మహిళలు అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. అనంతరం మహిళలు విలేకర్లతో మాట్లడుతూ డ్వాక్రా సంఘ మహిళలకు తెలియకుండా ఏడాది క్రితం కొత్త యానిమేటరు ఏపీఎంనియమించారన్నారు. యానిమేటర్ను మారుస్తున్నామని సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తే మాకు కొత్త యానిమేటర్ వద్దని,ప్రస్తుతంవిధులునిర్వహిస్తున్న యానిమేటర్ విజయ ను కొనసాగించాలని, ఎటువంటి తీర్మాణాలు చేయకుండా అక్కడి నుండి బయటకు వచ్చామని మహిళలు చెప్పారు. పాత యానిమేటర్ కావాలని చెప్పినా మీరు ఎందుకు కొత్త యానిమేటరు గురించి మాట్లాడుతున్నారని నిజాలుచెప్పాలని,అబద్దాలు చెప్పవద్దంటూ ఏపీఎం పై మహిళలు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త యానిమేటర్ను కొనసాగించకుంటే మీకు ఎటువంటి డ్వాక్రా లోన్లు రాకుండా చేస్తానని,ఏసంక్షేమపథకంఅందదని హెచ్చరించారన్నారు. ఈవిషయంపై అడిగితే మీ డ్వాక్రా గ్రూపును రద్దు చేస్తామని బెదిరించారన్నారు.11నెలలుగా ఈ సమస్యను పరిష్కరించకుండా మాకు ఏదో ఒక కారణం చెప్పి ఏపీఎం తప్పించుకుంటున్నారని మహిళలు విమర్శించారు. తీర్మాణంలో మా 30 గ్రూపులకు సంబంధించి ఎటువంటి సంతకాలుచేయకుండాకొత్త యానిమేటర్ను ఎలా నియమించారని అడిగితే పొంతనలేని సమాధానం చెబుతున్నారని మహిళలు పేర్కొన్నారు. స్త్రీ నిధిలో ఎటువంటి అప్పులు లేకపోయినప్పటికీ స్త్రీనిధి ఏజీఎం, ఏపీఓలు వచ్చి అప్పు కట్టాలని లేని పక్షంలో మీపై కేసులు నమోదు చేస్తామని, మానసికంగా వేధించారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు పాత యానిమేటర్ను కొనసాగించాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లి పిర్యాదు చేస్తామని మహిళలు హెచ్చరించారు.

ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు

కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం మండలంలోని కూటూరు సెక్టార్‌లో ఆర్యూరు అంగనవాడి సెంటర్లో సోమవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ వనజాక్షి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని, బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లిపాలు త్రాగించాలని సూచించారు. అలాగే ముందు పాలుబిడ్డకు రోగనిరోధకశక్తిని పెంచుతుందన్నారు. బాలింతలు అన్ని రకాలపోషకాలు కలిగిఉన్నఆహారాన్ని తీసుకోవాలన్నారు. అటువంటి ఆహారం తీసుకోవడం వల్ల బిడ్డకు సమృద్ధిగా పాలు అందుతాయి అన్నారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఎమ్మెల్యేగా మీకు ఎల్లప్పుడు తోడుగా ఉంటా...

– ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ప్రజలు నన్ను నమ్మి ఓటేసినందుకు వారికి ఎల్లవేళలఅండగా తోడుగా ఉంటానని ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యులుమిరియాలశిరీషదేవిఅన్నారు.సోమవారం మండలంలోని జడ్డంగి, రాజవొమ్మంగి, లాగరాయి పీహెచ్సీలకు ఆమె మొదటి గౌరవ వేతనంతో 5 ఇన్వర్టర్లు కొనుగోలు చేసి పీహెచ్సీలలో వైద్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రంపచోడవరం ఎమ్మెల్యే అయిన తర్వాత మొదటి జీతం పేదల సేవలో అంకితం కావాలని హాస్పటల్లో పేషంట్ల సౌకర్యార్థం రాజవొమ్మంగి పిహెచ్సి కి3, జడ్డంగి ఒకటి, లాగరాయి 1 ఇన్వర్టర్ అందజేయడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకునిఈకార్యక్రమానికి శ్రీకారంచుట్టడం జరిగిందన్నారు. డెలివరీ పేషెంట్లు,గర్భిణీలు,అత్యవసర వైద్య చికిత్సలు పొందేవారు ఏజెన్సీలోరాత్రి సమయంలో సెల్ఫోన్ వెలుతురుతో వైద్య చికిత్స పొందడం జరుగుతుందని కొన్ని సంవత్సరాల పాటు ప్రజలకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో తొలి జీతం ప్రజలకు అంకితం చేయడం జరిగిందన్నారు. అనంతరం వార్డులోపేషెంట్లకు వైద్యం అందుతున్నతీరును,డెలివరీ రూమ్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మఠం విజయభాస్కర్, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జడ్పిడిసి జ్యోతి, నాయకులుగొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, గణజాల తాతారావు,అంకంరవికుమార్, ముప్పన సావిత్రి,వాసంశెట్టి గంగాధర్, జెట్టి మధు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు. ఎంపీడీవో యాదగిరేశ్వరరావు, వైద్యాధికారి సుష్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. స్థానిక సీఐ ఎన్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఎస్సైలు వెంకయ్య, రఘునాథరావుల నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు ఉన్నారు.

అజ్ఞాన నిర్మూలనకు అమావాస్య చిహ్నం

– చంద్ర కాళీ ప్రసాద్ మాతాజీ

అంబాజీపేట,మేజర్‌న్యూస్ : మానవులలో నెలకొని ఉన్న అజ్ఞానాన్ని గురుదేవులు మాత్రమే జ్ఞానాంజనశలాకతోతొలగించగలరని నంబూరుకు చెందిన హనుమత్ కాళీవరప్రసాద్ బాబూజీ మహరాజ్,కాళీ వనాశ్రమ పీఠాధిపతులు పుణ్యశ్రీ యోగినీ చంద్రకాళీ ప్రసాద్ మాతాజీ అభిభాషించారు.అంబాజీపేటలో జరుగుతున్న సత్సంగంలో భాగంగా సోమవారం స్థానికంగా ఉన్న బొండాడ సురేంద్ర బాబూరావు స్వగృహంలో భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. అమావాస్య అజ్ఞాన నిర్మూలనకు చిహ్నమని దానిని తొలగించడానికి మానసికంగా శాశ్వత జ్యోతి కనుగొనడం సాధకుడి కర్తవ్యమనీ, శ్రవణమే బోధ స్వరూపములో అందుకు సాధనం కావాలనీ తెలియచేశారు. భక్తి కలిపేదేతప్పఏనాటికీ విడివడనీ యదనీ రాధమ్మ నిదర్శనంగా మాతాజీ వివరించారు. రాధమ్మ నిరాకార రూపంతో కృష్ణుని దర్శిస్తే గోపికలు సాకార సగుణ రూపంతో తన్మయులైపోయారని మాతాజీ పేర్కొన్నారు. ఈ సత్సంగంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్‌లో జరిగిన అవినీతిపై నిగ్గు తేల్చండి

– సీనియర్ జర్నలిస్ట్, జనసేన చినబాబు కమిషనర్ కు వినతి

– కూటమి నాయకులకు ప్రజలు అండగా ఉండాలని విన్నపం

కాకినాడ సిటీ, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు చేసిన ప్రజా సొమ్ము దోపిడీ పై అలుపెరుగని పోరాటం చేస్తూ, ప్రజల సొమ్మును దోచినవారి భరతం పడుతున్న సిటీ ఎం.ఎల్.ఏ వనమాడి కొండబాబు, రూరల్ ఎం.ఎల్.ఏ పంతం నానాజీ బాటలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు వారితో ముందుకు సాగాలని సీనియర్ జర్నలిస్ట్, జనసేన సేవకుడు చినబాబు పిలుపునిచ్చారు. సోమవారం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమంలో ఆయన మున్సిపల్ కమిషనర్ భావనని కలిసి కార్పొరేషన్‌లో వివిధ విభాగాల్లో కొందరు అధికారులు చేస్తున్న అవినీతి కార్యక్రమాలపై ఒక వినతిపత్రం అందజేశారు. ఈ అక్రమాలపై తగు విచారణ చేసి సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. కమిషనర్ స్పందించి తప్పక ఆయా శాఖలపై పర్యవేక్షణ చేసి తప్పులు జరిగితే తప్పక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా జనసేన చినబాబు మాట్లాడుతూ దీర్ఘకాలం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో చాలామంది అధికారులు, సిబ్బంది ప్రజలకు అనేక రకాల సేవలు అందిస్తూ, సిటీ అభివృద్ధి కి కృషి చేస్తున్నారని వారికి ప్రత్యేక అభినందలు తెలియజేస్తున్నాని.. కాని కొందరు అధికారులు, సిబ్బంది ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల ప్రోద్బలంతో తమ అవినీతి సామ్రాజ్యాన్ని పదిలపర్చుకుంటూ...వారు అవినీతిని కొనసాగిస్తున్నారు. ఇటువంటివారిపై సిటీ శాసనసభ్యులు కొండబాబు ప్రత్యేక దృష్టి పెట్టి వారికి తగు బుద్ధి చెప్పేలా చర్యలు చేపట్టనున్నారు. ప్రజలకు పలు సేవలు అందించవలసిన అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించు కొక తప్పదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎక్కడా అవినీతికి తావు లేకుండా, ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పరిపాలన సాగించాలని ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముందుకు సాగుతున్నారని, వారి ఆశయం సాధన కోసం సాగుతున్న సిటీ ఎం.ఎల్.ఏ వనమాడి కొండబాబుకి, రూరల్ ఎం.ఎల్.ఏ పంతం నానాజీకి ప్రజలు అండగా ఉండాలని సీనియర్ జర్నలిస్ట్, జనసేన చినబాబు కోరారు.

అందరికి మంచి జరగాలన్నదే నా ఆశయం - గట్టి

కాకినాడ, మేజర్ న్యూస్ : సమాజంలో వున్న ప్రతీ ఒక్కరూ ఆశించిన ఫలితాలను పోందడానికి భారతీయ జనతా పార్టీ ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవలిసిందిగా బిజేపి నగర కన్వీనర్ ఇంజనీర్ గట్టి సత్యనారాయణ కోరారు.కాకినాడ మండల మరియు మహిళా మోర్చా కమిటీల సంయుక్తాద్వర్యంలో గట్టి జన్మదినోత్సవ మరియు స్నేహితుల దినోత్సవ వేడుకలు స్థానిక శ్రీరామ్‌నగర్ లోనున్న గట్టి ఇంజనీర్స్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకలలో సేవాకార్యక్రమాల ద్వారా గట్టి సత్యనారాయణ జరుపుకోవడం అందరికి స్ఫూర్తిగా నిలిచింది. శ్రావణమాసం దృష్టిలో వుంచుకొని మహిళలకు పసుపు కుంకుమ మరియు చీరలను శ్రీమతి పుప్పాల రాంజీ తోకలసి పంపిణి చేసారు. మహిళలతో పాటు అందరికి విందు భోజనాన్ని స్వయంగా గట్టి దంపతులు వడ్డించారు. ఈ సందర్భంగా గట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృతో పాటు సంక్షేమ కార్యక్రమాలు సరవేగంగా జరుగుతాయన్నారు.ప్రజలకు ఏంకావాలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రభుత్వంతో పాటు పార్టీ హైకమాండ్‌కు యిప్పటికే వివరించారన్నారు. శాసనసభ్యులతో కలిసి ప్రజలఆక్షాంక్షను నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. జన్మదినోత్సవ వేడుకలకార్యక్రమాన్ని నిర్వహించి సేవాకార్యక్రమాను చేయించినందులకు అందరికి కృతజ్ఞాతలు గట్టి తెలుపుకున్నారు.కార్యక్రమంలో మహిళామోర్చా అధ్యక్షురాలు మేడా విజయలక్ష్మి, కోకన్వీనర్ కొండేటి గంగాధర్, మండల అధ్యక్షులు గాలి దేవర శేఖర్, చెక్క రమేష్, బర్రె శ్రీను, పాసకాల రామకృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఏడిద కృష్ణ, మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్ వల్లి, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు దొడ్డి వీరేంద్ర, యువ మోర్చా గోదావరి జోనల్ ఇంచార్ అనపర్తి వెంకటేష్, గొల్లపల్లి శివ,బందర్‌మిఠాయినెహ్రూ,చెల్లూరిసత్యనారాయణ,మహిళానాయకులు,మండలనాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేలకూలిన 150 ఏళ్ల చరిత్ర కలిగిన సినిమా చెట్టు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ఒక గ్రామానికి పేరు రావాలంటే ఆ గ్రామంలోని వ్యక్తులు ఏదో ఒక ఘనకార్యమైన చేసి ఉండాలి లేదా మంచి ఉద్యోగమైనా, రాజకీయ నాయకుడిగా ఎదిగి ఉండాలి. కానీ మనిషి ద్వారా గ్రామానికి గుర్తింపు రాకపోయినా ఓ చెట్టు ద్వారా ఆ గ్రామం పేరు రాష్ట్రమంతా మారుమ్రోగుతుంది. అదే సినిమా చెట్టు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమార దేవం గ్రామంలో సుమారు 150 సంవత్సరాలు వయసున్న సినిమా చెట్టు నేల కూలింది. ఎన్నో సినిమాలకు హాట్స్పాట్ ప్రతీకగా నిలిచిన ఈ చెట్టు నేలకూలడంతో ఇటు సినిమా పరిశ్రమలోనూ, ఆ గ్రామంలోని గ్రామస్తులను ఆవేదనకు గురి చేసింది. ఈ చెట్టు వద్ద శంకరాభరణం సినిమా తీయడం మంచి పేరు రావడం జరిగింది. గ్రామంలోని గోదావరి గట్టులోపల 150 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రవీస చెట్టును నాటడం జరిగింది. చెట్టు పెరిగి పెద్దదవడం గోదావరికి అభి ముఖంగా ఉండడంతో ఈ చెట్టు వద్ద వందలాది సినిమాలు తీశారు దర్శకులు. ఈ చెట్టు దగ్గర షూటింగ్ చేస్తే సినిమా హిట్టే అనే విశ్వాసం సినీ పరిశ్రమలో ఉంది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామంలో సినిమా వాళ్లకు సెంటిమెంట్‌గా మారిన సినిమా చెట్టు సోమవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా కూలిపోయింది. ఓ పక్క పోటు మీద ఉన్న గోదావరి, ఓ పక్క వర్షాలతో ఈ చెట్టు కూలిపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సినిమా వాళ్లకు అత్యంత సెంటిమెంట్ గా మారిన ఈ చెట్టును కాపాడుకోలేకపోవటం దురదృష్టకరమని గ్రామస్తులు చెప్తున్నారు. పాలకులకు ఎన్నిసార్లు ఈ చెట్టు గురించి చెప్పిన పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1975లో రిలీజ్ అయిన పాడిపంటలు సినిమా నుండి ఈ చెట్టు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆ తర్వాత వచ్చిన మూగమనసులు గోదారి గట్టుంది గట్టుమీద చెట్టు ఉంది పాటంతా కూడా ఈ చెట్టు చుట్టూ చిత్రీకరించారు. ఈ మధ్య వచ్చిన రంగస్థలం కూడా చెట్టు వద్ద షూటింగ్ జరుపుకుంది. పద్మవ్యూహం, త్రిశూలం, సీతారామయ్యగారి మనవరాలు సినిమాల నుండి ఇటీవల వచ్చిన రంగస్థలంతో పాటుగా సినీ దర్శకుడు వంశీ తన ప్రతి సినిమాలో చెట్టుకు సంబంధించిన షార్ట్ ఒకటైన ఉంటుంది.సినిమా దర్శకులు వంశీ, కే.విశ్వనాథ్, జంధ్యాల, బాపు, కె. రాఘవేంద్రరావు లు ఈ చెట్టుకు సంబంధించి ఒక్క షాట్ అయినా తమ సినిమాల్లో ఖచ్చితంగా పెట్టుకోవాల్సిందే. వంశీ అయితే తన మిత్రులతో ఈ చెట్టు కింద భోజనం చేసేవారు. దాదాపు 300 సినిమాలు ఆ చెట్టు పరిసర ప్రాంతాల్లో షూటింగులు జరుపుకున్నాయి. కుమారదేవం గ్రామానికి ఎంతో గుర్తింపు తెచ్చిన ఈ చెట్టు ఒక్కసారిగా కూలిపోవడం పట్ల ప్రకృతి ప్రేమికులు ఎంతో ఆవేదన చెందుతున్నారు.

వైనాడ్ మృతులకు సంతాపంగా ర్యాలి

అంబాజీపేట,మేజర్‌న్యూస్:ప్రకృతి విప్పత్తుకులోనై కేరళ రాష్ట్రంలోని వైనాడ్లో మృతిచెందినవారికిసంతాపంగా అంబాజీపేటలో అఖిల పక్షనాయకులు ర్యాలి నిర్వహించారు

. స్థానిక సెంటర్నుండి బస్టాండ్‌వరకుర్యాలినిర్వహించిఘటనలో మృతిచెందిన వారికి శాంతి చేకూరాలని నినాదాలు చేశారు. కోకోఫెడ్ చైర్మన్ అరిగెల బలరామమూర్తి,పేబ్యాక్లు సొసైటీ ఆర్గనైజేషన్ నక్కా భాస్కర్, అఖిలపక్ష నాయకులు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరారవు, సర్పంచ్ నాగా బత్తుల శాంతకుమారి, దాసరి వీరవెంకట సత్యనారాయణ,శిరిగి నీడి వెంకటేశ్వరరావు, విత్తనాల శేఖర్,బొంతుపెదబాబు, కొర్లపాటి గోపి,నాగాబత్తుల సుబ్బారావు, దొమ్మేటి సాయికృష్ణ, దొమ్మేటి సత్యమోహన్, కొర్లపాటి కోటబాబు, వాసంశెట్టి పెదబాబు, గుడాలఫణి, ఆదుర్తి నారాయణ మూర్తి, ఉందుర్తినాగబాబుతదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

అంబాజీపేట,మేజర్‌న్యూస్ : విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై పై దౌర్జన్యం చేసి విధులకు ఆటంకం కలిగించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.చిరంజీవి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంగలకుర్రుకు చెందిన బూడిద విజయ్ అదే గ్రామానికి చెందిన ఓఅమ్మాయితో ఈనెల 3 అర్ధరాత్రి సమయంలో ఆమె ఇంటివద్ద మాట్లాడుతున్నాడన్నారు.ఈ సమయంలో అర్ధరాత్రి వేళ మా ఇంటి వద్ద పనేంటని విజయ్‌ను ఆమె తల్లితండ్రులు అడిగారన్నారు. దాంతో ఆమె తల్లితండ్రులపై విజయ్ ఘర్షనకు దిగాడన్నారు.

అమ్మాయి తల్లితండ్రులు అంబాజీపేట పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయడంతో ఏఎస్సై సూర్యనారాయణసంఘటనస్థలానికి చేరుకుని విచారిస్తున్నాడన్నారు. విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై పైకి విజయ్ దురుసుగా వచ్చి దౌర్జన్యం చేయగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చామన్నారు. మద్యం మత్తులో పోలీస్ స్టేషన్లో ఉన్న అద్దాన్ని విజయ్ తలతో బలంగా ఢీ కొట్టాడన్నారు. ఏఎస్సై ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అమలాపురం కోర్టుకి తరలించినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

నగరపాలక సంస్థ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 27 అర్జీలు స్వీకరణ

– మున్సిపల్ అదనపు కమిషనర్ పిఎం.సత్యవేణి

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు స్పందన స్థానంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'కు శ్రీకారం చుటిందని నగరపాలక నగరపాలకసంస్థ మునిసిపల్ అదనపు కమీషనర్ పి.యం సత్యవేణి అన్నారు.సోమవారం ఉదయం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమంలో ప్రజల నుంచి నగరపాలక నగరపాలక సంస్థ కమీషనర్ తరపున మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి 27 అర్జీలను స్వీకరించామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి మాట్లాడుతూ ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పరిష్కారము చెయ్యాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సూపర్నెంట్ ఇంజనీర్ జి పాండురంగా రావు, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎం.జె.వి. భాస్కరరావు ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. సోమవారం జరిగిన ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంనకు 58మంది ఫిర్యాదుదారులుహాజరై తమసమస్యలను అదనపు ఎస్పీకి తెలియచేసుకు న్నారు. ఫిర్యాదులను స్వీకరించి,వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా అదనపు ఎస్పీ ఎం.జె.వి. భాస్కరరావు సూచించారు.

కార్మికుల అక్రమ తొలగింపు నిరసిస్తూ ఆందోళన

– ఐటీడీఏ వద్ద ధర్నా, నిరసన ప్రదర్శన

రంపచోడవరం, మేజర్ న్యూస్ : స్కీం వర్కర్లపై బెదిరింపులను, అక్రమ తొలగింపులను నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజనం, స్కూల్ శానిటేషన్ యానిమేటర్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగుల మీద జరుగుతున్న తొలగింపులు, రాజకీయ బెదిరింపులను నిరసిస్తూ సీఐటీయూ జిల్లా కార్యాలయం నుండీ ఐటీడీఏ వరకు ర్యాలీగా వెళ్లి రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద కార్మికులందరూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, జిల్లా ఉపాధ్యక్షుడు కె.శాంతిరాజు, జిల్లా నాయకులు కె.రామలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికార కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్కీమ్ వర్కర్లను వేధింపులకు రాజకీయ బెదిరింపులకు గురిచేస్తూ ఉపాధి హామీ పీల్డ్ అసిస్టెంట్లు ను 2,360 మందిని, మధ్యాహ్నం భోజనం కార్మికులను 750 మందిని, వెలుగు యానిమేటర్స్‌ను 500 మందిని తొలగించడం జరిగిందని, అదేవిదంగా అంగన్వాడీ, ఆశా వర్కర్లు, స్కూల్ శానిటేషన్, పంచాయతీ కార్మికులను రాజకీయ వేధింపులకు పాల్పడుతూ, బెదిరింపులకు గురి చేస్తూ మీ ఉద్యోగాలు మానివేయ్యాలని, ఉద్యోగానికి తక్షణమే రాజీనామాలు చేయాలని తీవ్ర వత్తిడి చెయ్యడం చాలా మూర్కత్వమైన చర్యని అన్నారు. ఈ రాజకీయ నాయకుల వత్తిడి వల్ల అంగనివాడి కార్యకర్త ఆత్మహత్య చేసుకున్న విషయం గుర్తు చేశారు. ఇలా అనేక కార్మికులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. మన రాష్ట్ర సీఎం

చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ఎవరిని బెదిరించకూడదని అసెంబ్లీలో ప్రకటించారని గుర్తు చేశారు. అయినప్పటికీ బెదిరించడం అన్యాయమని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే పథకాలు స్కీం వర్కర్లు అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్నం భోజనం కార్మికులు ,కాంట్రాక్టు ఉద్యోగులు, ప్రజల వద్దకు తీసుకోనిపోవడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అలాంటి చిన్న ఉద్యోగుల పైన రాజీనామాలు చేయించడం, బెదిరించడం,తొలగింపులు సమంజసం కాదని అన్నారు. అధికారులు జోక్యం చేసుకొని బెదిరింపులు,రాజీనామాలను నిలుపుదల చేయించాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే జిల్లాలో వున్న ప్రజా ప్రతినిధులు ఇలాంటి వాటికి అవకాశం లేకుండా కింది స్థాయిలో ఆదేశాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా దేవిపట్నం మండలం ములకలగూడెం అంగనివాడి కార్యకర్త నాగమణిపై లోకల్ టీడీపీ నాయకులు రాజకీయంగా వేధిస్తూ బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం తొలగించిన అనేక కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్‌కి అందజేశారు. ఈ రాజకీయ, వేధింపులు, తొలగింపులు, ఆపకపోతే అదేవిధంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే ఇంకా బారి ఎత్తున ధర్నా చేస్తామని కూటమి ప్రభుత్వానికీ హెచ్చరించారు.

ఈ పోరాటానికి కార్మికులందరు పెద్ద ఎత్తున సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈ.సిరిమల్లిరెడ్డి, సీఐటీయూజిల్లాకమిటీ సభ్యులు, కె.చెల్లాయమ్మ, నాయకులు రత్నకుమారి, అరగటి రామకృష్ణ, వీరాలక్ష్మి, రాధమ్మ, జె.వీరమాణిక్యం, మంగా యమ్మ, గౌరి, అంగనివాడి, ఆశ వర్కర్లు, మధ్యాహ్నం భోజనం, స్కూల్ శానిటేషన్‌కార్మికులు, వెలుగు యాణిమేటర్స్ తదితరకార్మికులు పాల్గొన్నారు.

భవన్నారాయణకు ఎస్సైగా పదోన్నతి

అంబాజీపేట,మేజర్న్యూస్ : స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పి.భగవన్నారాయణ ఎస్సైగా పదోన్నతి పొందారని ఎస్సైకె.చిరంజీవి తెలిపారు.కృష్ణా జిల్లా మచిలీపట్నంకు భవన్నారాయణ ఎస్సైగా పదోన్నతిపై వెళుతున్నారన్నారు. ఈసందర్భంగా ఎస్సైతో పాటు ఏఎస్సై సూర్యనారాయణ, హెచ్ సీలు, కానిస్టేబుల్స్ భవన్నారాయణకు అభినందనలు తెలిపారు.

పిసి, పి& డిటి చట్టం పటిష్ఠ అమలుకు చర్యలు

– ఆర్డీఓ సీతారామారావు

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్: పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ఆర్డీఓ జె.సీతారామారావు అధ్యక్షతన డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.పి.సరిత ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసి,పి&డిటి)పై సమావేశంజరిగింది.ఈ సందర్భంగా ఆర్డీఓ తెలుపుతూ లింగ నిర్ధారణ నిషేధచట్టం 1994 అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డివిజన్ పరిధిలోని చట్టం అమలుతీరు,స్కానింగ్‌కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, డెకాయ్‌ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు తదితర సంబంధిత వివరాలపై ఈసమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఎం & హెచ్ఓ డా.సరిత తెలుపుతూ సిహెచ్‌సి రౌతులపూడిలో స్కానింగ్ మిషన్ రెన్యువల్ చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కందుల వెంకటాచలం, ఎన్‌జిఓ సభ్యులుపల్లావాసవి,వైద్యులుడా.ఎల్.అనూషరాయ్, డా.పి.సత్య వంశీ, డా.ఎన్.నిహారిక, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎడబ్ల్యూఎస్ క్లౌడ్ కంప్యూటింగ్ అనే అంశంపై వర్క్‌షాప్

అల్లవరం, మేజర్ న్యూస్ : బీవీసీ ఓడలరేవు ఇంజనీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు బీవీసీ ఇంజనీరింగు కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలోని సిఎస్‌సి విభాగపు విద్యార్థినీ విద్యార్థులకు ఇంజనీరింగ్ అండ్ ఐటీ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఎడబ్ల్యూఎస్ క్లౌడ్ కంప్యూటింగ్ అనే అంశంపై వర్క్‌షాప్ సోమవారం ప్రారంభమైనది. ఈ వర్క్‌షాప్ సోమవారం ప్రారంభమై ఆగస్టు10వరకు జరుగునుఅనిచెప్పారు.ఈకార్యక్రమంలోవిద్యార్థులుక్లౌడ్ కంప్యూటింగ్‌లో అధునాతన పరిజ్ఞాన అంశాలపై తమ సృజనాత్మకతను పెంపొందుచుకోవడానికి, మరియు ఈ విభాగంలో విద్యార్థి అకౌంట్ క్రియేట్ చేసుకుని తద్వారా డేటాను స్టోరేజ్ చేసుకుని ప్రోజెక్ట్ యందు ఎలా వినియోగించుకోవాలో శిక్షణ ఇవ్వనున్నారు.ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్‌పర్సన్‌గా ఎపిఎస్‌డిసినుండిలోవబాబు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో బీవీసీ విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య, చైర్మన్ బోనం కృష్ణ సతీష్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి విఎస్ఎ,వైస్‌ప్రిన్సిపాల్‌డాక్టర్ఏ.ప్రవీణ్, సిఎస్‌సిహెచ్ వోడి డాక్టర్ బి.ఎస్.ఎన్. మూర్తి, ఎపిఎస్‌డిసి ఎస్‌పివోసి డాక్టర్ బి.పి.ఎన్. మధు కుమార్ పాల్గొన్నారు.

గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం సక్రమంగా తీసుకోవాలి

– తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

– గర్భిణీలకు సీమంతం నిర్వహించిన ఎమ్మెల్యే శిరీష దేవి – వరినాట్లు వేసిన ఎమ్మెల్యే

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం సక్రమంగా తీసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. సోమవారం మండలంలోని లబ్బర్తి గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ దేవమణిఆధ్వర్యంలో అంగన్వాడి కార్యాలయం వద్ద గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తగా,కోవర్కర్గా పనిచేసిన అనుభవం తనకు ఉందని గర్భిణీలు గర్భం దాల్చిన నాటి నుండి డెలివరీ అయ్యే వరకు చూసుకునే బాధ్యత అంగన్వాడి కార్యకర్తలకు ఉందన్నారు. గర్భిణీ బాలింత స్త్రీలు ఇంటి దగ్గర తీసుకునే పౌష్టికాహారంతో పాటు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే పోషకాలు ఉపయోగించుకోవాలని అన్నారు. తల్లి పోషకాలు సక్రమంగా తీసుకుని ఆరోగ్యంగా ఉంటే బిడ్డకు ఆరోగ్యకరమైన పాలు ఇవ్వవచ్చు అన్నారు. ప్రతి బాలింత ఆరు మాసాల వరకు తల్లిపాలు ఇవ్వడం బిడ్డకు శ్రేయస్కరం అన్నారు. వర్షాకాలం, శీతాకాలంలో బిడ్డకు వేడి పట్టించడం వల్ల జలుబు నుండి రక్షించడమే కాక బరువు పెరగడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీ హాస్పటల్లో పేరు నమోదు చేయించుకుని ప్రతి నెల స్కానింగ్ బ్లడ్ టెస్ట్, బరువు చూసుకొనివైద్యులు సలహా పాటించి ఐరన్, క్యాల్షియం టాబ్లెట్లుసక్రమంగా వేసుకోవాలి అన్నారు. తొలి తగ మండలంలోని వట్టి గడ్డ గ్రామంలో మహిళలతో ఎమ్మెల్యే శిరీష దేవి వరినాట్లు వేశారు. కార్యక్రమంలోమఠం విజయ భాస్కర్, జడ్పిటిసిజ్యోతి, ఎంపీపీ వెంకటలక్ష్మి,పెద్దిరాజు, కేశవ్,జి.తాతారావు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు. ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు ఆధ్వర్యంలోపలు శాఖల అధికారులు పాల్గొన్నారు.. స్థానిక సీఐ ఎన్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ లు వెంకయ్య, రఘునాథ రావులు నేతృత్వంలో సిబ్బంది విధులు నిర్వహించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 అర్జీలు

– ఎంపిడిఓ ఉషారాణి

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : సోమవారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 4 అర్జీలు వచ్చినట్లు ఎంపిడిఓ ఎం.ఉషారాణి తెలిపారు.ఈఅర్జీలను త్వరిత గతిన పరిష్కరించాలని ఎంపిడిఓ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎపిఎం పుప్పాల సూర్యనారాయణ, వ్యవసాయాధికారులు కె.సంజయ్ కుమార్,ఇన్‌చార్జి ఇఓ& పిఆర్‌డి బి.వి.వి.రమణ,హార్టికల్చర్‌అధికారిణిసుజాత,పశువైద్యులు డా.తోటనవీన్,ఆర్‌డబ్లూఎస్ జెఇ అప్పలరాజు, హెచ్‌డబ్లూఓ రమేష్, ఎంఇఓ ప్రభాకర శర్మ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 13 అర్జీలు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆర్డీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎటిఓ కాళీకృష్ణ, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, డివిజనల్ సర్వేయర్ శివప్రసాద్, ఇరిగేషన్ డిఇ శ్రీనివాస్, తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్ మోహన్, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ చదలవాడ సుబ్రహ్మణ్యం, హెచ్‌డబ్లూఓ విశాలాక్షి, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, దయానందరాజు, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

గోశాలను విశ్వహిందూ పరిషత్ సంస్థకు అప్పగించిన రామడుగుల

– దాతల సహకారంతో గో పరిరక్షణకు పాటుపడుతున్నాం

– నీటి ప్రవాహానికి ఏ విధమైన అడ్డంకులు లేవు, కలిగించము

– విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఓలేటి నారాయణరావు

పెరవలి, మేజర్ న్యూస్ : విశ్వహిందూ పరిషత్ అవసరాలు మేరకే ఉసులుమర్రు గ్రామానికి చెందిన రామడుగుల సూర్యనారాయణ తన సొంత సొమ్ములతో నిర్మించిన గోసాలను విశ్వ హిందూ పరిషత్ సంస్థకు అందించారని ప్రముఖ గోసాల నిర్వహకులు విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఓలేటి నారాయణ రావు అన్నారు. ఉసులుమర్రు గ్రామంలో నిర్మించిన ఈ గోశాల వల్ల కాలువ నీటి ప్రవాహానికి అడ్డు వచ్చే అవకాశం ఉందిఅని కొద్దిమంది భావిస్తున్నందున వారికి వివరణ ఇవ్వడానికి ఈరోజు తాము ఇక్కడికి వచ్చి ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఆగస్టు 5 వ తేదీ సోమవారం ఉసులుమర్రు గ్రామ పరిధిలోని ఉసులుమర్రు మొగ వద్ద నిడదవోలు నరసాపురం రహదారి ప్రక్కన ఉన్న ఆలయాలు గోసాల వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోసాల నిర్వాహకుడు ఓలేటి నారాయణరావు మాట్లాడుతూ ఆలయ అవసరాల కోసం రామడుగుల సూర్యనారాయణ తన సొంత నిధులతో ఈ గోసాల నిర్మించి విశ్వహిందూ పరిషత్ వారికే అప్పగించారని దానికి అనుబంధంగా ఉన్న వినాయకుడు నవగ్రహాలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల నిర్వహణ కూడా ఉసులుమర్రు గ్రామానికి చెందిన రామడుగుల సూర్యనారాయణ నిర్వహిస్తున్నారు అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఆలయాలను ప్రభుత్వ సాయం లేకపోయినా దాతల సహకారంతో నిర్వహిస్తూ ఈ ఆలయాలకు యాగశాలకు కరెంట్ బిల్లు కట్టడం ధూప దీప నైవేద్యాలు ఏర్పాటు చేయడం అన్నదాన కార్యక్రమాలు చేస్తున్న ఈ ఆలయ నిర్వహకుడు రామడుగుల సూర్యనారాయణ ఈ గోశాలను నిర్మించి ఉచితంగా విశ్వహిందూ పరిషత్ సంస్థకు గో రక్షణ కోసం ఇచ్చిన దాతని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓలేటి నారాయణ కుమార్ రాష్ట్ర గో సేవ ప్రముఖ, తుట్టకుంట అచ్యుతరామయ్య విశ్వహిందూ పరిషత్ జిల్లా సత్సంగ్ ప్రముఖ, కొత్తూరు వీర్రాజు సమరసత సేవ ఫౌండేషన్ జిల్లా కార్యదర్శి, పురాణపండ రాజేశ్వరరావు నిడదవోలు నియోజకవర్గ ఎస్ఎస్ఎఫ్ కన్వీనర్, వీరమల్ల సత్యనారాయణ, రామడుగుల సూర్యనారాయణ, ఆకుల అన్నవరం, తోట సత్యనారాయణ, పువ్వల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ దేవాలయం నందుతైలాభిషేక పండుగలో పాల్గొన్న విశ్వాసులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం – సామర్లకోట పట్టణాల మధ్యలో గల బైబిల్ మిషన్ స్వర్ణదేవాలయం స్వస్థత శాల నందు సోమవారం తైలాభిషేక పండుగ బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ. డా.జి.ఆర్.ఇమ్మాను యేల్ రాజ్,బైబిల్‌మిషన్ జాయింట్ సెక్రటరీ శ్రీమతి జ్యోతిపుష్ప, పాస్టర్‌జి.జాన్ మోజెస్‌దాస్‌ల ఆధ్వర్యంలో అత్యంతఘనంగాజరిగింది.దీనిలోభాగంగా సోమవారం తైలాభిషేక పండుగలో ఉదయంనుండి వేలాది సంఖ్యలో విశ్వాసులు పాల్గొని, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, తైలాభిషేక పండుగలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో వేలాది సంఖ్యలో రాష్ట్ర నలుమూలల నుండి విశ్వాసులు పాల్గొనడం జరిగింది. వచ్చిన వార్కి ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

డయల్ యువర్ కమీషనర్‌కు ఒక అర్జీ

పెద్దాపురం,మేజర్న్యూస్ : సోమవారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన డయల్ యువర్ కమీషనర్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి ఒక అర్జీ వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ డయల్ యువర్ కమీషనర్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ ఆదినారాయణ, ఆర్వో వేదుల చంద్రశేఖరం, బత్తుల రవి, ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ గ్రీవెన్స్‌లో 78 వినతులు

రంపచోడవరం,మేజర్న్యూస్ : స్థానిక ఐటిడిఎ సమావేశం హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడిఎ ఏపీఓ జనరల్ సి.హెచ్. శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఎపిఓ జనరల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ఆదేశాల మేరకు సమస్యలు పై వినతులు స్వీకరించామన్నారు.ఈవారం 78 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. మారేడుమిల్లి మండలం పందిరిమామిడి కోట నుండి కూడూరు మధ్యలో కాల్వకు కల్వర్టు ఏర్పాటు చేయాలని, వేటుకూరు పంచాయతీలోని గ్రామాలలో సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, వేటుకూరు గ్రామములోని 30 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మించాలని వేటుకూరు సర్పంచ్ ఈతపల్లి మల్లేశ్వరి, ఈతపల్లి సిరిమాన్‌రెడ్డి, బట్టలచ్చిరెడ్డిదరఖాస్తు సమర్పించారు.మారేడుమిల్లి మండలంలోని ఆకుమామిడి కోట కాలువకు వంతెన ఏర్పాటు చేయాలని, బొడ్డంక పెండ్లిరేవు కాలువకువంతెన ఏర్పాటు చేయాలని, సావడికోట రోడ్డు నుండి తేనెల మామిడి గ్రామం వరకు 450 మీటర్లకుసిసి రోడ్ ఏర్పాటు చేయాలని సావడికోట సర్పంచ్ సాధల ప్రేమ్ కుమార్ రెడ్డి, ముర్ల కనక భూషణం, కెచ్చెల కోమటిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలంలోని బొడ్డగుంట జంక్షన్ నుండి చింతకొయ్య కొత్తూరు మధ్య కన్నీరు కాలువకు వంతెన ఏర్పాటు చేయాలని అదేవిధంగా రెండు కిలోమీటర్లకు మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని, మూడు కల్వర్టులు ఏర్పాటు చేయాలని చింతలపూడి సర్పంచ్ పల్లాల సన్యాసమ్మ, పల్లాల లచ్చిరెడ్డి, పల్లాల మంగిరెడ్డి, కత్తుల సుగ్గిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలంలోని మామిడివలస నుండి ఆకూరు గ్రామం వరకు ఐదు కిలోమీటర్ల కు మెటల్ రోడ్డు, వేములకొండ నుండి తున్నూరు గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని తున్నూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ సాధల భాస్కర్ రెడ్డి, బచ్చల బొజ్జిరెడ్డి, సోడి కన్నం దొర దరఖాస్తు సమర్పించారు.

ఇంకా పలు సమస్యలపై వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, ఏడియం & హెచ్ఓ జి.శిరీష, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, వెలుగు ఏపిడి ఎ.శ్రీనివాస రావు, డిఎల్ పిఓ రాఘవన్, డాక్టర్ ఇందిరా, డియల్ డిఓ కె.కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సుబ్బయ్య, జి.డేవిడ్ రాజ్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్, సరిత, యంపిడిఓ హరికృష్ణ, ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాసరావు, పిహెచ్ఓ చిట్టిబాబు, ఏడిఏసిహెచ్ కెవి చౌదరి, సిడిపిఓ సంధ్యారాణి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మల్లికార్జున, సాయి సతీష్, రాజేంద్ర బాబు, రామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ పిజిఆర్‌యస్‌లో 150 అర్జీలు

– ఇన్చార్జి జెసి జి.నరసింహులు

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్: జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక ద్వారా ప్రజల నుంచి 150 అర్జీలను స్వీకరించడం జరిగిందనీ ఇన్చార్జి జెసి, జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు తెలియచేశారు. సోమవారం పి జీఆర్ఎస్‌లో కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్.కృష్ణా నాయక్, టూరిజం ఆర్‌డి వి.స్వామి నాయక్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి. రాధికలు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జి.నరసింహులు వివరాలు తెలియ చేస్తూ, ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలలో రెవిన్యూ42, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి 26 , హోం 25, వైద్య ఆరోగ్య 16 , మున్సిపాలిటీ 10 ఇతర శాఖలకు చెందిన 41 అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. వీటిలో 139 ఆన్లైన్ లో నమోదు చేసి నట్లు, 11 అర్జీలు ఆఫ్ లైన్ లో నమోదు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. వైద్య పరమైన ప్రత్యేక సహాయం అభ్యర్థనలు కు సంబంధించి ధవళేశ్వరం కి చెందిన పల్నాటి పార్వతి దేవి ప్రస్తుతం ఇస్తున్న దివ్యాంగ పెన్షన్ మొత్తాన్ని రూ.6 వేల నుంచి రూ.15 వేల కేటగిరిగా మార్పు కోసం అర్జీ ఇవ్వడం జరిగింది. ఆమె భర్త ముత్యాల రాజు ఆధ్వర్యంలో కలెక్టరేట్ కు రావడం జరిగింది. సంబంధిత వైద్య అధికారులు సదరు అర్జీని స్వీకరించి అర్హత మేరకు తగిన పరీక్షల ను నిర్వహించి తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హామీ ఇవ్వడం జరిగింది

ఎన్ఏ కుమార్‌కు ఎన్టీఆర్ జాతీయ అవార్డు

పిఠాపురం,మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జాయింట్ సెక్రటరీ మరియు మీడియా కన్వీనర్ నల్లమిల్లి అర్పణ కుమార్‌కు నందమూరి తారక రామారావు జాతీయ అవార్డు లభించింది. శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15వ తారీఖున అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ కోవిడ్ సమయంలో చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలకు గాను ఈ అవార్డు లభించిందని అన్నారు. అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ ఫౌండేషన్ వారిచే నందమూరి తారక రామారావు జాతీయ అవార్డును ఆగస్టు 15వ తారీఖున విశాఖపట్నంలో అందుకోనున్నట్టు అవార్డు గ్రహీత అర్పణ కుమార్ తెలిపారు.

దళిత యువకుడిపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలి

– ఎమ్మార్పీఎస్

సామర్లకోట, మేజర్ న్యూస్ : దళిత యువకుడిపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం సామర్లకోట తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. సామర్లకోట మండలం పెద్ద బ్రహ్మదేవం గ్రామంలో దళిత యువకుడిని స్తంభానికి కట్టి తీవ్రంగా హింసించిన ఘటనలో దోషులను అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కొండేపూడి శ్యాంబాబు తదితరులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు. దళిత యువకుడు పై దాడిని నిరసిస్తూ దోషుల్ని అరెస్ట్ చేయాలని కోరుతూ సామర్లకోట పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ సంఘం నాయకులు కొండేపూడి శ్యాంబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దళితులు నిరసన తెలిపారు. ఆందోళన ఎమ్మార్పీఎస్ నాయకులు కాళ్ళ లక్ష్మీనారాయణ, కాపువరపు కుమార్, గొడతా విజయ్ కుమార్, వల్లూరి నాని అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ వేధింపులపై స్కీమ్ వర్కర్ల ర్యాలీ, కలక్టరేట్ ధర్నా

– స్థానిక కూటమి నేతలను కట్టడి చేయండి లేదంటే ఉద్యమిస్తాం : సిఐటియు

కాకినాడ, మేజర్న్యూస్ : కాకినాడ జిల్లాలో మరియు రాష్ట్రవ్యాప్తంగా కూటమి నేతల రాజకీయ వేధింపులపై స్కీం వర్కర్లు కాకినాడలో కదంతొక్కారు. ఉద్యోగ భద్రతకై నినదించారు. రాజకీయ కారణాలతో తొలగించిన వారిని బేషరతుగా విధులలోకి చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ కలక్టరేట్ నుండి జ్యోతిబాపూలే విగ్రహం వరకు ర్యాలీ అనంతరం కలక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతిపత్రం జిల్లాసబ్ కలక్టర్‌కి అందించారు. ఈధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా సిఐటియూ అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దడాల పద్మ, ఏపీ వెలుగు వివోఏ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాభవాని మాట్లాడుతూతుని,కోటనందూరు,జగ్గంపేట,కాజులూరు, యూ.కొత్తపల్లి, తాళ్లరేవు, కాకినాడ రూరల్ మండలాల్లో చిరుద్యోగులైన మధ్యాహ్న భోజన కార్మికులు,ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్స్, వెలుగు యనిమేటర్లను రాజీనామాలు చేయాలని తీవ్రమైన రాజకీయ వత్తిడి తెస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కూటమినేతలు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి నేడు అధికారంలోకి రాగానే ఉద్యోగులను తొలగిస్తూ జగన్ అడుగుజాడల్లోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులను మార్చడానికి రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, ఎమ్మెల్యే పదవి ముగియగానే 50వేలు పెన్షన్ ఇచ్చినట్లుగా,ఉద్యోగులకు కూడా 25వేలు పెన్షన్ ఇస్తే రాజీనామాలుచేయడానికి మేము సిద్ధమేనని తెలిపారు .రాజకీయ వేధింపులపై స్థానికఎమ్మెల్యేలను కలుస్తుంటే పరిష్కరించాల్సిన ప్రజాప్రతి నిధులు కార్యకర్తల ద్వారానే మేము గెలిచామని చెప్పుకోవడం ప్రజాతీర్పును అవహేళన చేయడమేనన్నారు.స్థానికకూటమి నాయకు లను కట్టడి చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. ఉన్నత విద్యాసంస్థల వైస్‌ఛాన్స్‌లర్లు, ఐఏఎస్,ఐపీఎస్,పోలీసుఉన్నత అధికారులకు సైతం ఈ రాజకీయ వేధింపులు తప్పడం లేదని, ఇలాగే కూటమి నేతల వైఖరి కొనసాగితే ప్రజల్లో వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. తక్షణం రాజకీయ కారణాలతో తొలగించిన ఉద్యోగులను విధులలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోసాధికారి మాలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, తొట్టిపూడి రాజా,నక్కెళ్ల శ్రీను,అంగన్వాడీసంఘంనాయకులు దాడి బేబి, రమణమ్మ, జ్యోతి, ఆశా సంఘం నాయకులు భారతి, పద్మావతి,మొదలి దేవి, విమల, భార్గవి, మాలకానాగలక్ష్మి, వేణి,వివోఏసంఘంజిల్లా కోశాధికారి మేరీ, మధ్యాహ్న భోజన సంఘం నాయకులు వాసంశెట్టి కుమారి,మంగ, కొప్పిశెట్టి కుమారి,శానిటేషన్‌వర్కర్‌బులక్ష్మి,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు కాకినాడ నగరం నందు గల ఎన్టీఆర్ బీచ్‌లో చేపట్టిన 1000 కొబ్బరిచెట్లను నాటే కార్యక్రమంలో పాల్గొన్నట్టు ఆకళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేసారు.ఈ సందర్భంగా ఆదిత్యడిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ శ్రీ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, ఓజోన్‌పొర పరిరక్షణకు మొక్కలు సహాయపడతాయని, మానవమనుగడకు ఆధారమైన ప్రాణవాయువు చెట్లు నుండి లభ్యమవుతుంది. ఈరోజు 'ఆల్ ఈజ్ వెల్' వారు నిర్వహిస్తున్న మొక్కలు నాటే కార్యక్రమం ప్రశంసనీయం అని కొనియడారు. 'ఆల్ ఈజ్‌వెల్' ఫౌండేషన్ చైర్మన్ కిషోర్‌కుమార్ పర్యావరణ పరిరక్షణఆవశ్యకతగురించివిద్యార్థినులకు వివరించారు. ఇందులో భాగంగా 1000 కొబ్బరి మొక్కలను నాటే కార్యక్రవము లో భాగంఅయినందుకు విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ 'ఆల్ ఈజ్ వెల్' కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున 1000 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమంలో రెండోవ దశగా ఈ రోజున ఎన్టీఆర్ బీచ్ నందు 250 కొబ్బరి చెట్లనునాటే కార్యక్రమంలో తమ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్‌వాలంటీర్లు పాల్గొన్నారని తెలిపారు. మానవ మనుగడపర్యావరణంపరిరక్షణ మీదఆధారపడి ఉంటుందని ఆమె తెలిపారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రోజక్ట్ అనే అకడమిక్ యాక్టివిటీ ద్వారా విద్యార్థులకు సర్వీస్ నేర్పించడం జరుగుతుంది, అదేవిధంగా విద్యార్థి దశనుంచే సర్వీస్ ఫర్ సొసైటీ అనే అలవాటు, అవగాహన విద్యార్థులకు చాలాఅవసరంఅనిఅన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ యమ్.శ్రీనివాస్, ఆసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.నవ్య, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద మృతులకు సంతాపం తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి

పెరవలి, మేజర్ న్యూస్ : అన్నవరప్పాడు గ్రామంలో ఇటీవల మరణించిన గుత్తుల శ్రీనివాస్ కుటుంబాన్ని ఆగస్టు నాలుగో తేదీ ఆదివారం రాత్రి నిడదవోలు మాజీ శాసనసభ్యులు నిడదవోలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు పరామర్శించారు. తదుపరి అదే గ్రామంలో ఇటీవల రోడ్డుప్రమాదంలో మరణించిన గుత్తుల నాగర్జున అనే వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా జనసేన నాయకులు రంగినీడికట్లయ్య, గుత్తుల మహాలక్ష్మి, బొలిశెట్టి ప్రసాద్, రాయుడు అయ్యప్ప,పోప్పోప్పు శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల పరిషత్ అధ్యక్షులు కన్నారావుకు ఘన సత్కారం

బిక్కవోలు, మేజర్ న్యూస్ : బిక్కవోలు మండల పరిషత్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన బుద్దాల కన్నారావును ఘనంగా సత్కరించారు.భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి పిఠాపురం బ్రాంచ్ వద్ద సోమవారం ఏజెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపీపీ కన్నారావు ను ఘనంగా సత్కరించారు. ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి డివిజన్ కౌన్సిల్ అధ్యక్షులు రావుల మాధవరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాధవరావు మాట్లాడుతూ ఎల్ ఐ సి ఏజెంట్ గా జీవిత బీమా పాలసీల ప్రాముఖ్యత వివరిస్తూ సేవలందిస్తున్న కన్నారావు మరోపక్క రాజకీయ రంగంలో ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి, ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నా అన్నారు. నిస్వార్థ సేవలకు గుర్తింపుగా మండల పరిషత్ అధ్యక్ష పదవి వరించిందని పలువురు ప్రముఖులు ప్రశంసించారు. పిఠాపురం బ్రాంచ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లోకా రెడ్డి రామకృష్ణ, సెక్రటరీ సత్యనారాయణ, గౌరవ అతిథిగా అప్పలనాయుడు పాల్గొని కన్నారావు సేవలను ప్రశంసించారు, ఏజెంట్ అసోసియేషన్ ప్రతినిధులు మచ్చర్ల శ్రీనివాస్, మొరుకుర్తి జయరాజు, ఆవాల అర్జున్ రావు, ఉగ్గరాల వీరభద్ర రావు, చందక బాబురావు, కోనా లోవరాజు, బర్ల అప్పారావు, వినోద్ మిరియాల సూరిబాబు, కొప్పిశెట్టి కృష్ణ, భీమ ఏజెంట్ పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నారావుని ఘనంగా సత్కరించారు.

ఆగస్టు 1 నుండి 7వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : తల్లీ బిడ్డల ఆరోగ్యం కోసం పాలు ఇచ్చే తల్లులు అందరికి మద్దతు ప్రకటిద్దాం అనే ధీం బురుగుపూడి లోని. తల్లి బిడ్డ భవనం నందు సిడిపివో పూర్ణిమ మాట్లాడుతూ ప్రసవమైన గంటలో శిశువులకు ముర్రుపాలు పడితే ఆ శిశువు తోపాటు తల్లికి ప్రయోజనం ఉంటుంది. ముర్రుపాలు బిడ్డకీ అమృతం నవజాత శిశువుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు తల్లి పాలు దోహదపడతాయి. తల్లి పాలకు ప్రత్యామ్నాయంగా పోషక విలువలు గల ఆహారం ప్రపంచంలో ఎక్కడా దొరకదు సహజ సిద్ధంగా లభించే తల్లీ పాలకు మించిన దివ్య ఔషధం మరొకటి లేదు, అన్నారు. గర్భవతు లకు. శ్రీమంతం. 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన చేశారు. టిడిపి నాయకులు కుంచె తాతాజి చీరలు, పిల్లలకు డ్రెస్సులు, బొమ్మలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామలక్ష్మి బద్రి,టీడీపీ నాయకులు.కుంచె తాతాజి, మాజీ ఎంపిటిసి పాఠంశెట్టి రవి, టీడీపీ నాయకులు పాఠం శెట్టి విశ్వనాధం,మోర సత్తి బాబు బీజేపీ బాలెం వెంకటేశ్వర్లు, జెనసేన రమిశెట్టి రాజు మెడికెల్ హెచ్‌వి, ఎంఎల్ॆ ఎాచ్‌పి, ఆశా సూపర్‌వైజర్ ఎస్‌కె.కరిమున్నీ, కౌన్సెలర్ బి.దుర్గా రాణి ఎడబ్ల్యు డబ్ల్యు, మహిళలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు మొదటి టీకాగా పని చేస్తుంది -ఐసీడీఎస్ పిడి ప్రవీణ

సామర్లకోట, మేజర్ న్యూస్ : పుట్టిన ప్రతి శిశువుకు తల్లిపాలు మొదటి టీకాగా పనిచేస్తుందని ఐసీడీఎస్ పీడీ ప్రవీణ అన్నారు. సోమవారం సామర్లకోట మండలం మాధవపట్నంలో సెక్టారులో పరిధిలో తల్లిపాలు వారోత్సవాలు, సీమంతాలు కార్యక్రమం సీడీపీవో ఉషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పీడీ ప్రవీణ, నోడల్ అధికారి వై లక్ష్మి, తెదేపా ఇన్చార్జి పెంకే వెంకటేష్, రూపా నియోజకవర్గ ఇన్చార్జి విత్తనాల వెంకటరమణ, జనసేన నాయకులు అనుసూరి వెంకటరమణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పీడీ మాట్లాడుతూ ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పాలు ఔషదంలా పనిచేస్తాయని, అదే మొదటి టీకాగా పనిచేస్తుందన్నారు.తల్లులు విధిగా పిల్లలకు తల్లిపాలు మాత్రమే పట్టాలని, పట్టుపాలు పట్టకూడదన్నారు. తల్లిపాలు వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలన్నారు. బిడ్డకు తల్లిపాలు ఇవ్వడుగం వల్ల తల్లికి రోమ్ము క్యాన్సర్ వంటి రోగాలు రావని వివరించారు. అనంతరం గర్భిణులకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీడీపీవో ఉషా,స్వర్ణలత, చైల్స్ ప్రోటక్షన్ పీవో విజయ, సూపర్వైజర్లు వీరలక్ష్మి, నిర్మల, చంద్రకళ, అంగన్వాడీ కార్యకర్తలు చేసి గుర్త రాధ, ఎం పార్వతి, సీహెచ్ ధనలక్ష్మి, ఎం శ్రీదేవి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

డిఎల్ఎస్ఎ ద్వారా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

– ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మహిళల హక్కుల, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి
– కార్యదర్శి కె ప్రకాష్ బాబు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లోనీ గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్యం, మహిళల హక్కులు, మౌలిక సదుపాయాలు కల్పించడం, అవగాహన పెంపొందించే దిశలో భాగంగా గౌరవ హై కోర్టు, రాష్ట్ర న్యాయ సేవాది.కార సంస్థ ఆధ్వర్యంలో ఆగస్ట్ 15లోగా క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కె ప్రకాష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి వారి ఆదేశాలను అనుసరించి గిరిజన ప్రాంతాల్లో ముఖ్యంగా ఉండేవారి కోసం, ప్రత్యేకంగా గిరిజన మహిళల హక్కులు కోసం, వారి ఆరోగ్య పరిరక్షణ కోసం సంబంధించిన వాటిపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఆగస్టు 15 లోగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కలెక్టర్లు, ఐ టి డి ఎ మరియు వైద్య ఆరోగ్య శాఖాధికారి తో కూడి మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సరైన రహదారి మార్గాలు లేని ఏజెన్సీ ప్రాంతాల్లో, కుగ్రామాల్లో, కొండ ప్రాంతాల్లో గిరిజన మహిళల కోసం ఇటువంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తూర్పు గోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో కలెక్టర్ల , వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఉమ్మడి ప్రణాళిక రూపొందించడం జరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగా మానసిక రుగ్మతలు కలిగిన మహిళల కోసం, వితంతు మహిళల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు గౌరవ హై కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి ఆగస్ట్ 15 లోగా చేపట్టనున్నట్లు కార్యదర్శి ప్రకాష్ బాబు తెలిపారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమిషనర్ -సూర్య వార్తకు స్పందన

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట స్టేషన్ సెంటర్లోని పారిశుధ్యం పై మున్సిపల్ కమిషనర్ సోమవారం ఉదయం పరిశీలించారు. స్టేషన్ సెంటర్లో పారిశుధ్య అధ్వానం అనే సూర్య వార్తకు మున్సిపల్ కమిషనర్ జె. రామారావు స్పందించి సోమవారం ఉదయం స్టేషన్ సెంటర్లో పారిశుద్ధ్య పనులు చేపట్టిన విధానంపై కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ సెంటర్ లో ఉన్న ప్రధానంగా హోటల్లో టీ స్టాల్స్ ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలను పరిశీలించి ఆయా యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి ఎస్ రామారావు మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యంహించే ప్రసక్తి లేదని అన్నారు. అయితే స్టేషన్ సెంటర్లో యజమానులు టీ సెంటర్లో హోటల్ లో లాడ్జిల్లో 2ఎక్కువగా ప్లాస్టిక్ సంబంధించిన టీ గ్లాసులు వాడటం వల్ల ఇక్కడ పారిశుధ్యం ఆశ్రవస్తంగా మారింది అని అన్నారు వెంటనే సంబంధిత యజమానులకు ఆదేశాలు ఇచ్చామని ప్రతి హోటల్స్ లోని టీ స్టాల్స్ లో ప్లాస్టిక్ గ్లాసులు వాడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాబోయే 10 ఏళ్లు లో క్యాన్సర్ వంటి ప్రమాదాలు సోకే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు అదేవిధంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో కాగిపోయిన నూనెలు మరియు నాసిరకం పదార్థాలు రంగులతో కూడిన నాసిరకం పదార్థాలు తయారు చేయడం వల్ల వీటిలో కూడా క్యాన్సర్ వచ్చే ముప్పు అధికంగా ఉందని అన్నారు క్యాన్సర్ పై ప్రజల్లో ఇంకా అవగాహన రావాల్సి ఉందని దానికి ప్రధానం ప్లాస్టిక్ టీ గ్లాసులు ఫాస్ట్ ఫుడ్స్ తినడం వల్ల క్యాన్సర్ వంటి రోగాలు త్వరగా వస్తున్నాయి అన్నారు సామర్లకోట పట్టణాన్ని అపరిశుధ్య లేకుండా సుందరవణంగా తీర్చిదిద్దడానికి ఎప్పటికప్పుడు టీంలు వేసి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా స్టేషన్ సెంటర్ లోని హోటల్స్ టీ స్టాల్స్ ప్రాంతాలు మరియు డ్రైనేజీలను ఆయన పరిశీలించి పూడిక తీయడం పనులు సైతం చేపట్టారు హోటల్లో టీ స్టాల్ లో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగిస్తే వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా ప్రతి టీ స్టాల్ హోటల్స్ వద్ద శుభ్రత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ అధికారులు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల మౌలిక అవసరాలు తీర్చడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యం : జ్యోతుల నెహ్రూ

– ఏలేశ్వరం నుండి రింగ్ రోడ్డు మీదుగా వయా ఇర్రిపాక, నరేంద్ర పట్నం జగ్గంపేట కాకినాడ వరకు సర్వీసులు ఆర్టీసీ సర్వీస్ ప్రారంభం

కిర్లంపూడి, మేజర్ న్యూస్ : ప్రజల మౌలిక అవసరాలు తీర్చడమే కుటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఏలేశ్వరం నుండి వయా నరేంద్ర పట్నం మీదుగా జగ్గంపేట కాకినాడ వరకు రింగ్ రోడ్డుకు ఆర్టీసీ బస్ సర్వీస్ ప్రారంభించారు. ముందుగా కిర్లంపూడి మండలం సోమవరం గ్రామ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆకుపచ్చ జెండా ఊపి బస్సు సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. అనంతరం బస్సులో కొద్ది దూరం ప్రయాణించారు. రింగ్ రోడ్ లోగల గ్రామాలలో బస్సుకు థాంక్యూ సీఎం సార్, థాంక్యూ ఉప ముఖ్యమంత్రి సార్, థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ ప్లకార్డతో స్వాగతం పలికిన నాయకులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సామాన్యుడికి ట్రాన్స్ పోర్టు అందుబాటులోకి తేవాలన్న ఆలోచనతో గత తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని ఇదే బస్సు ఈ రూట్ లో తిరిగే పరిస్థితి ఉండేదని కానీ గత ప్రభుత్వం ఈ బస్సులన్నిటిని రద్దు చేయడంతో సామాన్యులు ప్రయాణాలకు ఇబ్బంది గురవుతున్నారని ఉద్దేశంతో మళ్లీ సర్వీస్ పునర్దించామని ఆర్టీసీ అంటే లాభనష్టాలకు చూసుకోకుండా సామాన్యులకు అందుబాటులోకి తేవాలని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏలేశ్వరం నుంచి మొదలుకుని వయా య ర్రవరం, నరేంద్ర పట్నం, జగ్గంపేట మీదుగా కాకినాడ వరకు సర్వీస్ నడుస్తుందని అన్నారు. జనం బస్సులు ఎక్కే పరిస్థితిని బట్టి ఎన్ని బస్సులు అయినా వేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం బస్ డిపో మేనేజర్ సత్యనారాయణ, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, చదరం చంటిబాబు, బుర్రి సత్తిబాబు, జంపన వెంకట సీతారామచంద్ర వర్మ, పాఠం శెట్టి మురళీకృష్ణ, మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, బో దిరెడ్ల సుబ్బారావు సూతి శ్రీను, కంచి మణి బాబు, వేగి రామకృష్ణ, పెంటకోట సత్యనారాయణ, పేపకాయల బుజ్జి, కె, వీర్రాజు, కంచి కృష్ణ, రింగ్ రోడ్డు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబు నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ షాన్ మోహన్

కాకినాడ, మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు,అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహిస్తున్న కాన్ఫరెన్స్‌లో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 11 అర్జీలు స్వీకరణ

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలనుత్వరితగతిననాణ్యతతోకూడిన పరిష్కరించాలని నేషనల్ హైవేస్ భూసేకరణ రిటైర్డ్ డిప్యూటీ తహసిల్దార్ కె కృష్ణబాబుఅన్నారు.సోమవారంఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో తరపుననేషనల్ హైవేస్ భూసేకరణ రిటైర్డ్ డిప్యూటీ తాసిల్దార్ కె.కృష్ణబాబు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కె కృష్ణ బాబు ప్రజల నుంచివచ్చిన 11అర్జీలనుస్వీకరించారు.ఈరోజు వికలాంగుల పింఛను,భూసర్వే, చర్చి నిర్మాణం కొరకు స్థలం కొరుట, పారిశుధ్యం తదితరఅంశాలకు సంబంధించి11అర్జీలను స్వీకరించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి దరఖాస్తు తాత్సారం చేయకుండా త్వరిత గతిన పరిష్కరిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో మునిసిపల్ కార్పొరేషన్, డివిజనల్ పంచాయతీ అధికారి, ఐసిడిఎస్ సివిల్ సప్లైస్,బిసివెల్ఫేర్, ఏపీఎస్ ఆర్టీసీ,హౌసింగ్,ఇరిగేషన్, ఆర్.డబ్ల్యూఎస్, ఫైర్, సాంఘిక సంక్షేమ, వైద్య, ఆరోగ్య, లేబర్,పశుసంవర్ధక, పరిశ్రమలు, డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీతదితరడివిజన్‌స్థాయిఅధికారులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం జెడ్పీ హై స్కూల్ విద్యార్థినిలతో ఒలింపిక్ ర్యాలీ

ధవళేశ్వరం, మేజర్ న్యూస్ : పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచడానికి ఒలింపిక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా క్రీడా సాధికారిక అధికారి డి ఎమ్ ఎమ్ శేషగిరి పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక జెడ్పీ బాలికొన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో క్రీడా అధిక